ప్రజాజ్యోతి
వరంగల్
ములుగు,మహబూబాబాద్, జనగామ, జయశంకర్ భూపాలపల్లి, వరంగల్, హన్మకొండ
గురువారం 14-08-2025 పేజీలు : 8

వరంగల్ : రుతుపవనాలు మే నెలాఖరులోనే రాగా, వానాకాలం ముందస్తుగా మురిపించింది. ఆ తరువాత మోస్తరుతో పాటు చిరుజల్లులే కురిశాయి. దీంతో రైతులు ఎన్నో ఆశలతో వానాకాలం సాగుపనులు ప్రారంభించారు. అయితే ఆ తరువాత ఆశించిన స్థాయిలో భారీ వర్షాలు లేకపోవడంతో సాగుపై ప్రభావం పడింది. దీంతో ఇప్పటివరకు సాగు సగమే అయింది. వానాకాలంలో 4.40లక్షల ఎకరాల సాగు అంచనాకు ఇప్పటివరకు 3,23,152 ఎకరాల్లో రైతులు పలు పంటలు సాగుచేశారు. తాజాగా, వారం రోజులుగా జిల్లాలో భారీ వర్షాలు కురుస్తుండటంతో సాగు పనులు ముమ్మరమయ్యాయి. జిల్లాలో ప్రధాన పంట వరి. ఏటా వానాకాలం, యాసంగిలో అధిక మొత్తంలో వరినే రైతులు సాగుచేస్తున్నారు. వరి తరువాత రైతులు అధికంగా పత్తి సాగుచేస్తున్నారు. అయితే వానాకాలం ప్రారంభమై రెండు నెలలు గడిచినా ఇంతకాలం భారీ వర్షాలు లేక చెరువులు, కుంటలు నిండలేదు. ఈ నేపథ్యంలో సాగు విషయం లో ముందుకు వెళ్దామా? లేదా? అనే సందిగ్ధంలో రైతులు ఉన్నా రు. గతనెల క్రితం వరకు ఎక్కడా చెరువులు, కుంటలు నిండకపోవడంతో బోరుబావులు ఉన్న రైతులు, మూసీ పరివాహక ప్రాంతంలోని రైతులు మాత్రమే వరి సాగుచేశారు. చెరువులు, కుంటల కిం ద ఆయకట్టు సాగుకు నోచుకోలేదు. దీంతో రైతులు రెండు నెలలు గా భారీ వర్షాల కోసం ఎదురుచూశారు. కాగా, వారం రోజులుగా కురుస్తున్న వర్షాలతో రైతుల్లో ఆశలు రేకెత్తాయి.



# దివరికి ఆశలు

- వారంలో రోజులుగా భారీ వర్షాలు - వ్యవసాయ పనుల్లో నిమగ్నమైన రైతన్నలు - ఈ నెల 15 వరకు వరి నాట్లకు అవకాశం - ఆరుతడి పంటలకు జీవం

### క్షేత స్థాయిలో అధికారులు

## అందుబాటులో ఉండాలి

జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



మిగతా 2లో...



## షాపుర్ గ్రామానికి ఆర్టీసీ బస్సు పునఃప్రారంభం..!

7లో..

## మత్తును చిత్తుచేసే నషా ముక్తి భారత్‌అభియాన్

**మున్సిపల్ కమిషనర్ శ్యాంసుందర్**



**తొర్రూరు, ఆగస్ట్ 13 ( ప్రజా జ్యోతి ):**
నషాముక్తి భారత్ అభియాన్ లో భాగంగా బుధవారం మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ వక్కల శ్యాంసుందర్ ఆధ్వర్యంలో సిడిపిఓ కమలాదేవి నషా ముక్తి భారత్ అభియాన్ ప్రతిజ్ఞ చేయించారు ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ వక్కల శ్యాంసుందర్ మాట్లాడుతూ మాదకద్రవ్యాలకు యువత బానిసలై పోతున్నారని ముఖ్యంగా ఎక్కువ శాతం విద్యార్థుల్లో ఎక్కువగా ఉంటుందని కుటుంబాలు రోడ్డున పడే పరిస్థితి ఏర్పడుతుందని అన్నారు దేశంలో మాదకద్రవ్య వినియోగదారుల సంఖ్య ఆరు కోట్లకు పైగా ఉందని వీళ్ళు ఎక్కువమంది 10 నుంచి 17 సంవత్సరముల వయస్సు వారే మాదకద్రవ్యాల వినియోగాన్ని అరికట్టడానికి దేశవ్యాప్తంగా 500 స్వచ్ఛంద సంస్థలకు ఆర్థిక సాయం అందిస్తోందని ప్రజల భాగస్వామ్యంతో మాత్రమే ఈ రుగ్మతను నివారించగలమన్న ఆలోచనతో నష ముక్తి భారత్ అభియాన్ కార్యక్రమం కేంద్ర సామాజిక న్యాయ మంత్రిత్వ శాఖ నేతృత్వంలో మొదలైందని అన్నారు. మత్తు బాధితులకు సరికొత్త జీవితాన్ని అందించడానికి తెలుగు రాష్ట్రాల్లో సుమారు 100 డి అడిక్షన్ సెంటర్లు అందుబాటులో ఉన్నాయని మరకత ద్రవ్యాలు తీసుకుంటే వ్యసన త్వరలో విచిత్ర అనుభూతులు కలుగుతుంటాయని మొదట్లో ఆనందం కలుగుతుందని రాను రాను శరీరం ఈ ప్రభావం తట్టుకోలేదని మునుపటిలా సంతోషం ఆనందం కలగవని అందువల్ల మరింత ఎక్కువ మోతాదులో తీసుకోవాలని కోరిక కలుగుతుందని కొంతకాలానికి అది కూడా చాలదని రాను రాను మోతాదు పెరిగిపోయి మెదడులోని నాడీ కణాల్లో మార్పులు వస్తాయి చివరికి మాదకద్రవ్యాలు లేకపోతే ఉండలేని దీనస్థితి వస్తుందని ఈ పరిస్థితుల్లో భారతదేశాన్ని మాటక ద్రవ్య రైతు సమాజంగా తీర్చిదిద్దాలని నశముక్తి భారత అభియాన్ కార్యక్రమాన్ని ప్రభుత్వం చేపట్టిందని అన్నారు మత్తుకు బానిసలైన వారిని ఇలాగో కష్టపడి ఈ కేంద్రాలకు తీసుకువస్తే మూడు నెలలపాటు చికిత్సలు వైద్య పరీక్షలు హిమోగ్లోబిన్ శాతం కాలేయం మూత్రపిండాల పనితీరు మానసిక స్థితిని పరిశీలిస్తారని క్షయ కామెర్లు సోకవిమోనని పరిశీలిస్తారు ఆ తర్వాత నాలుగు రోజులు సోషల్ వర్కర్లు సైక్రియాటిస్టులు డాక్టర్లు కౌన్సిలింగ్ ఇస్తారని ఒకసారి మత్తు అలవాటు మానిపించడంతో చేతులు వనకడం కోపతాపాలు ప్రదర్శించడం ఇంతగా ప్రవర్తించడం బాధితులు చేస్తుంటారని ఈ సమయంలో యాంటీ టాక్సిఫికేషన్ మందులు అందిస్తారని అన్నారు ఈ కార్యక్రమంలో అంగన్వాడి సూపర్వైజర్ శ్రీదేవి జూనియర్ అకౌంట్స్ ఆఫీసర్ సమర?నం వార్డ్ ఆఫీసర్లు పట్టాభి. కిరణ్. లావణ్య. ఉపేంద్ర. ముస్తఫా. శ్రీకాంత్ ఉపేందర్. మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## పేదలకుఅండగా తొర్రూరు సేవాతరుణి

**తొర్రూరు, ఆగస్ట్ 13 ( ప్రజా జ్యోతి ):** పేద విద్యార్థులకు, అవసరార్థులకు లయన్స్ క్లబ్ ఆఫ్ తొర్రూరు సేవా తరుణి అన్ని విధాలుగా అండగా నిలుస్తుందని సేవా తరుణి క్లబ్ అధ్యక్షురాలు లయన్ తుమ్మూరు శ్రీదేవి రెడ్డి అన్నారు. బుధవారం మాట్లాడుతూ తొర్రూరు మండలం తో పాటు వివిధ మండలాల్లో సేవా తరుణి ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. తాజాగా తుమ్మూరు కావ్య రెడ్డి సహకారంతో 1 నుంచి 10వ తరగతి వరకు అన్ని సబ్జెక్టులకు సంబంధించిన సుమారు 2 లక్షల విలువ గల బ్రెయిలీ మెటీరియల్ ను అంధ విద్యార్థినీ విద్యార్థులకు జిల్లా గవర్నర్ లయన్ చంద్రశేఖర్ ఆర్య, ఎఫ్ విడిజి సుధాకర్ రెడ్డిల చేతుల మీదుగా అందించినట్టు తెలిపారు. సేవా తరుణి ఆధ్వర్యంలో చేస్తున్న ప్రతి ఒక్క కార్యక్రమం చాలా విలువైందన్నారు. అవసరార్థులను గమనించి వారి అవసరాలు తీరుస్తున్నామని, ఇలాంటి సేవా కార్యక్రమాలను పర్మినెంట్ ప్రాజెక్టుగా తీసుకోవడం జరుగుతుందన్నారు. సేవా కార్యక్రమాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు.




## పోలీస్ స్టేషన్ కు వచ్చే బాధితులకు భరోసా కల్పించాలి

**- జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే**

**భూపాలపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ ఆగస్టు 13 (ప్రజా జ్యోతి):**
పోలీస్ స్టేషన్ కు వచ్చే బాధితులకు భరోసా కల్పించే విధంగా పనిచేయాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖేరే అన్నారు. బుధవారం వార్షిక తనిఖీలో భాగంగా కొయ్యూరు పోలీసు స్టేషన్ ను ఎస్పీ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ స్టేషన్ సిబ్బంది పనితీరును, వివిధ రకాల రికార్డ్స్ పరిశీలించడంతో పాటు, వివిధ ఫిర్యాదులపై చర్యలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. అలాగే అండర్ ఇన్వెస్టిగేషన్ లో ఉన్న సిడి ఫైల్స్ ను, పెండింగ్ ట్రాయల్లో ఉన్న సిడి ఫైళ్లను, గ్రేవ్ కేసెస్ లలో ఉన్న సిడి ఫైళ్లను పరిశీలించారు. నిందితుల అరెస్ట్, కోర్ట్ లో పెండింగ్ లో వున్న కేసులు, వాటికి సంబందించిన దర్యాప్తు వివరాలను, రోడ్డు ప్రమాదాల నివారణకు, నేరాల నియంత్రణకు తీసుకుంటున్న చర్యలు, సమస్యాత్మక గ్రామాల వివరాలు, ట్రబుల్ మాంగర్స్, వివరాలను ఎస్సై నరేష్ ను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఎస్పీ కిరణ్ ఖరే మాట్లాడుతూ పోలీస్ స్టేషన్ కు వచ్చే వారితో అధికారులు, సిబ్బంది మర్యాదపూర్వకంగా ప్రవర్తించాలని, సమస్యతో పోలీస్ స్టేషన్ కు వచ్చే ఫిర్యాదుదారులకు సమస్య పరిష్కారం అవుతుందనే నమ్మకాన్ని భరోసా వారిలో కలిగించాలన్నారు.




నేరాల కట్టడి కొసం అధికారులు మరింత శ్రమించడంతో పాటు, నేరం జరిగిన వెంటనే పోలీసులు వేగంగా స్పందించాలని, రానున్న స్థానిక ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించేందుకు తగిన చర్యలు చేపట్టాలని, అలాగే అసాంఘిక కార్యకలాపాలపై నిరంతర నిఘా ఉంచి, పటిష్ట చర్యలు తీసుకోవాలనీ ఎస్పీ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాటారం డిఎస్పీ సూర్యనారాయణ, సీఐ నాగార్జున రావు, ఎస్సై లు మహేంద్ర కుమార్, రజన్ కుమార్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## ఝాన్సీరెడ్డిని కలిసిన నూతన మసీదు కమిటీసభ్యులు


**తొర్రూరు, ఆగస్ట్ 13 ( ప్రజా జ్యోతి ):**
తొర్రూరు పట్టణ కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ క్యాంపు కార్యాలయంలో బుధవారం టిపిసిసి ఉపాధ్యక్షురాలు హనుమాన్ల ఝాన్సీ రాజేందర్రెడ్డి ని తొర్రూర్ జమా మసీద్ నూతన కమిటీ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువా, పుష్ప పుచ్ఛంతో ఘనంగా సత్కరించారు. అనంతరం నూతనంగా ఎన్నికైన మజీద్ కమిటీ అధ్యక్షుడు మహమ్మద్ అలీమ్, ప్రధాన కార్యదర్శి మహమ్మద్ అమీర్, కోశాధికారి గౌస్ మొహినుద్దీన్, కమిటీ సభ్యులనుశాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా ఝాన్సీ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ముస్లిం ల సంక్షేమానికి కట్టుబడి ఉంటుందని, తొర్రూరులోని ముస్లిం కమ్యూనిటీ అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు. ముస్లింల అభ్యున్నతికి తమ సహకారం ఎప్పటికి ఉంటుందని తెలిపారు. నూతన కమిటీ సభ్యులు మాట్లాడుతూ తమ ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్కరికిపేరుపేరునాప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు.




ఈ కార్యక్రమంలో స్థానిక ముస్లిం సోదరులు మహమ్మద్ మౌలానాపాషా, యండి షబ్బీర్ అలీ, ఎండి యాకూబ్ పాషా, ఎస్ డి చాంద్ పాషా, ఎండీ యాకుబ్, ఎండి ఎజాస్, ఎండి గని, మహమ్మద్ ఇస్లాం, గుంశావలి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## క్షేత స్థాయిలో అధికారులు అందుబాటులో ఉండాలి

**జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**



**భూపాలపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ ఆగస్టు 13 (ప్రజాజ్యోతి):**
జయశంకర్ భూపాలపల్లి జిల్లాకు వాతావరణ శాఖ సూచన మేరకు భారీ వర్ష సూచన వచ్చే అవకాశం ఉన్న నేపథ్యంలో బుధవారంఐడిఓసి కార్యాలయం నుండి ఎస్పి కిరణ్ ఖరే తో కలిసి రెవెన్యూ, పంచాయతి రాజ్, ఇరిగేషన్, వైద్య, విద్యుత్తు, వ్యవసాయ, ఆర్ అండ్ బి, మున్సిపల్ శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 72 గంటల పాటు భారీ వర్షాలు వచ్చే అవకాశం ఉన్న సందర్భంగా ప్రజలు బయటికి రాకుండా ఇంటిపట్టునే ఉండేలా గ్రామాలు, మున్సిపాలిటీలో టాం టాం వేయించాలి ఆదేశించారు. ఏ సమయంలో క్లౌడ్ బరెస్ట్ అయ్యే అవకాశం ఉందని అన్ని శాఖల అధికారులు గ్రామ స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఇబ్బందులు ఎదురైతే కలెక్టరేట్ లో ఏర్పాటు చేసిన 9030632608 కంట్రోల్ రూము నంబర్ కు ఫోన్ చేయాలని ప్రజలకు సూచించారు. భారీ వర్షాల సూచన మేరకు మంగళవారం ముఖ్యమంత్రి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి తగు ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. భారీ వర్షాల నేపథ్యంలో ప్రభుత్వం జారీ చేసిన ఆదేశాలను అన్ని శాఖల అధికారులు తప్పక పాటించాలని కలెక్టర్ ఆదేశించారు. ఎస్పి కిరణ్ ఖరే మాట్లాడుతూ అకస్మాత్తుగా వర్షం వచ్చే అవకాశం ఉన్న దృష్ట్యా యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. 25మంది ఎన్ డిఆర్ ఎఫ్ సిబ్బంది సేవలు అందించడానికి సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. ఎలాంటి సమస్యలు వచ్చిన ఎదుర్కొడానికి యంత్రాంగం సంసిద్ధంగా ఉండాలని సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, ఇరిగేషన్, విద్యుత్తు, పంచాయతీరాజ్, వైద్య, మత్స్య శాఖ, అధికారులతో పాటు అన్ని మండలాల తహసిల్దారులు, ఎంపీడీఓలు, డివిజన్ అధికారు లు తదితరులు పాల్గొన్నారు.



# ఉపాధి కూలి సొమ్ములు వెంటనే చెల్లించాలి

**- ఎంపీడీవో కార్యాలయం ఎదుట సిపిఐ (ఎం)ఆధ్వర్యంలో ధర్నా**



**వెంకటాపురం ఆగస్టు 13 (ప్రజాజ్యోతి) :** ఉపాధి కూలి సొమ్ములు వెంటనే చెల్లించాలని సిపిఐ(ఎం)పార్టీ ఆధ్వర్యంలో ఉపాధి హామీ కూలీలు ఎంపీడీవో కార్యాలయం ఎదుట బుధవారం ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా సిపిఐ(ఎం)మండల కార్యదర్శి గ్యానం వాసు మాట్లాడుతూ..మండలంలోని18 పంచాయితీలకు చెందిన 4000 కుటుంబాలు ఉపాధి హామీ పథకం ద్వారా పనులు చేశారన్నారు. పనులు చేసి నాలుగు వారాల నుండి పదివారాలైన ఇంతవరకు కూలి సొమ్ములు చెల్లించడంలో అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని అన్నారు. ప్రతి పంచాయతీకి రూ. 15 లక్షల నుండి 20 లక్షల సొమ్ములు మండల వ్యాప్తంగా సుమారు రెండున్నర కోట్లపైనే కూలీలకు సొమ్ములు చెల్లించాల్సి ఉందన్నారు. ఎర్రటి ఎండలో కనీస వసతి సౌకర్యాలు లేకుండా కూలీ పనులు చేస్తే పదివారాలైన సొమ్ములు చెల్లించకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. ప్రస్తుత వర్షాభావ పరిస్థితుల్లో కూలి సొమ్ములు రాక కుటుంబాల పోషణ సైతం భారంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే కూలి సొమ్ములు చెల్లించకపోతే పోరాటం ఉధృతం చేస్తామన్నారు. కూలి సొమ్ములు చెల్లించేలా చర్యలు తీసుకుంటామని సూపర్డెంట్ హామీ ఇవ్వడంతో ధర్నా విరమించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు కట్ల నరసింహ చారి, కంతి వెంకయ్య, ఉపాధి కూలీలు పండా శీను, నిర్మల, రజిత, సుస్మిత, కౌసల్య, ఇర్ప సమ్మక్క, కుర్సం పూర్ణ, ఇరుప వీరమ్మ, కురుసం మల్లమ్మ తదితరులు పాల్గొన్నారు.

# పోచమ్మ గుడిలో ఎస్ఆర్ఆర్ శ్రీనివాస్ రెడ్డి ప్రత్యేక పూజలు

**తెలంగాణ సంస్కృతి సంప్రదాయలకు ప్రతీక బోనాలు**
**రాగన్న గూడెం లో శ్రీనివాస్ రెడ్డికి ఘన స్వాగతం పలికిన గ్రామస్తులు**
**సొంత నిధులతో ఆలయ అభివృద్ధి.**
**రాగన్న గూడెం పోచమ్మ గుడిలో ఎస్ఆర్ఆర్ శ్రీనివాస్ రెడ్డి ప్రత్యేక పూజలు**
**ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని ప్రార్థన**





**రాయపర్తి,ఆగస్టు 13 ప్రజా జ్యోతి :** వరంగల్ జిల్లా రాయపర్తి మండలంలోని రాగాన్నగూడెం గ్రామంలో బుధవారం ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ అధినేత టిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు శ్రీనివాస్ రెడ్డికి గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు. అడుగడుగున స్వాగతం తోరాణాలు కట్టి డప్పు చప్పుళ్ళు మేళ తాళాలతో పోచమ్మ తల్లికి బోనాలు సమర్పించుకున్నారు. సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాంస్కృతి సాంప్రదాయాలకు నిలయం అన్నారు. ప్రతి ఒక్కరు దైవభక్తి కలిగి ఉండాలని భక్తి భావం పెంచుకోవాలని భక్తి భవనతో ఆత్మస్థైర్యం పెరుగుతుందని అన్నారు. పోచమ్మ తల్లి గ్రామ ప్రజలను చల్లగా చూడాలని ఆమె ఆశీస్సులు గ్రామ ప్రజలపై నిరంతరం ఉండాలని కోరారు. గ్రామస్తుల కోరిక మేరకు సొంత నిధుల నుండి 50 వేల రూపాయలు అందించారు. ఆలయ అభివృద్ధి కోసం కృషి చేసిన బి ఆర్ ఎస్ జిల్లా నాయకులు ఎస్ఆర్ఆర్ అధినేత శ్రీనివాస్ రెడ్డికి గ్రామ ప్రజలు ప్రత్యేక అభినందనలు తెలిపారు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ జినుగు అనిమిరెడ్డి, మాజీ జెడ్పిటిసి రంగు కుమార్ గౌడ్, సంతోష్ గౌడ్, కంది ప్రభాకర్, లే తాకుల మధుకర్ రెడ్డి, ఎస్ టి యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు భుక్య సురేందర్ రాథోడ్, సింహాద్రి, యాక స్వామి, సాయి గౌడ్, శ్రీనివాస్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# సమాచార హక్కు దరఖాస్తు సమర్పణ




**చిట్యాల( ప్రజా జ్యోతి ) ఆగస్టు 13:** ఆర్.టి.ఐ సమాచార హక్కు చట్టం భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు చర్ల పల్లి వెంకటేష్ గౌడ్ బుధవారం తహసిల్దార్ కార్యాలయంలో 2023 జూలై నుండి 2025 జూలై వరకు అక్రమ రవాణా చేసిన ఇసుకపై వచ్చిన లావాదేవీల వివరాలకై తాసిల్దార్ ఇమామ్ బాబా కి ఆర్టిఐ సమాచార హక్కు చట్టం దరఖాస్తును అందజేశారు. ఈ కార్యక్రమంలో సత్యనారాయణ రామ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు షూస్ స్కూల్ బ్యాగుల పంపిణీ



**మహాముత్తారం,ఆగస్టు 13. ప్రజాజ్యోతి :** మండలంలోని కొర్లకుంట ప్రాథమికోన్నత పాఠశాలలో విద్యార్థులకు దాతల సహకారంతో బుధవారం స్కూల్ బ్యాగులు పంపిణీ చేసినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు శిరీష తెలిపారు. గ్రామీణ నిరుపేద విద్యార్థులకు తోడ్పాటు అందించిన దాతలను పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులు అభినందించారు. 38 మంది విద్యార్థులకు ఉచితంగా అందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సతీష్ కుమార్ సమ్మయ్య మౌనిక స్వాతి గ్రామస్తులు పాల్గొన్నారు.

# కొడకండ్ల మండలంలో జిల్లా కలెక్టర్ పర్యటన వర్ష నేపథ్యంలో ముందస్తు చర్యలు

**ఫర్టిలైజర్ షాపులు, పీహెచ్ సి, ఇందిరమ ఇళ్ల నిర్మాణాల పరిశీలన**

**సాగుకి సరిపడా యూరియానే అమ్మాలి**

**వైద్యులు 24 గంటలు అందుబాటులో ఉండాలి**

**జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్**



**జనగామ జిల్లా ప్రతినిధి, ఆగస్టు 13 (ప్రజాజ్యోతి) :** భారీ వర్షాల నేపథ్యంలో అప్రమత్తంగా ఉంటూ, ముందస్తు చర్యలు తీసుకోవాలని, సాగుకు సరిపడా యూరియానే అమ్మాలని, వైద్యులు 24 గంటలు అందుబాటులో ఉండాలని, ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు ఇబ్బందులు కలగకుండా చూడాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అధికారులను ఆదేశించారు. బుధవారం జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ కొడకండ్ల మండలంలో విస్తృతంగా పర్యటించారు. ముందుగా రామవరం చెరువును పరిశీలించి భారీ వర్షాలు కురిసి చెరువు నిండిపోయినప్పుడు తీసుకోవాల్సిన చర్యలు గురించి పోలీసు, రెవెన్యూ,ఇరిగేషన్ శాఖల అధికారులకు కలెక్టర్ పలు సూచనలు చేశారు. అనంతరం మండలంలోని పలు ఫర్టిలైజర్ షాపులను, పిఏసిఎస్ సందర్శించి ఇప్పటివరకు జరిగిన అమ్మకాల వివరాలను, స్టాక్ వివరాలను కలెక్టర్ క్షుణ్ణంగా పరిశీలించారు. రిజిస్టర్ లో నమోదు చేసిన వివరాల ఆధారంగా ఏ రైతుకు ఎంత భూమి ఉంది ఎన్ని యూరియా బస్తాలు ఇచ్చారు.. అని కలెక్టర్ పరిశీలించారు. రైతుకు ఉన్న ఎకరాలను బట్టి యూరియాను అమ్మాలని అవసరాని కంటే ఎక్కువ యూరియాను అమ్మి కొరతను సృష్టించవద్దని ఆదేశించారు. జిల్లాలో సాగుకు సరిపడా యూరియా ఉన్నదని, దానిని సద్వినియోగం చేసుకోవాలని ఏ రైతుకు ఎంత అవసరమో వారి సాగు భూమికి తగ్గట్టుగా మాత్రమే యూరియా అమ్మాలన్నారు. ప్రతీ అమ్మకంకి సంబందించిన వివరాలు రిజిస్టర్ లో పక్కగా నమోదు కావాలన్నారు. అనంతరం పిహెచ్ సి ని సందర్శించి అటెండెన్స్ రిజిస్టర్ ప్రకారంగా సిబ్బంది ఉన్నారా లేదా అని ముందు కలెక్టర్ తెలుసుకున్నారు. మందులు సరిపడా నిలువలు గురించి తెలుసుకున్నారు. అనంతరం వైద్యాధికారులతో కలెక్టర్ మాట్లాడుతూ సీజనల్ వ్యాధులు ప్రబలకుండా అలర్ట్ గా ఉండాలని 24 గంటలు వైద్యులు అందుబాటులో ఉండాలన్నారు. వర్షాల నేపథ్యంలో మరింత అలర్ట్ గా ఉండాలని, సమయానికి వైద్య సేవలు అందాలన్నారు. అనంతరం ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను పరిశీలించి ఇసుక, మొరం, కంకర తదితర మెటీరియల్ సమస్యలు ఏమైనా ఉన్నాయా అని లబ్ధిదారులను అడిగి తెలుసుకున్నారు. కంకర, మొరం అలాగే మేస్త్రి ల విషయం లో అధిక దరల సమస్య లు ఏర్పడితే వెంటనే అధికారులకు సమాచారం ఇవ్వాలన్నారు. అనంతరం లింగాల ఘనపూర్ మండలంలోని కుందారం బ్రిడ్జ మీద నుండి భారీ వాహనాలు వెళ్లేందుకు వీలుగా జరుగుతున్న పనులను కూడా కలెక్టర్ పరిశీలించారు. ఈ కార్యక్రమం లో రెవెన్యూ, పోలీస్, ఇరిగేషన్, వ్యవసాయ, వైద్య తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# అసాంఘిక కార్యకలాపాలపై నిరంతర నిఘా

**-శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు**

**- సిఐ వెంకటేశ్వర్లు**

**భూపాలపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ ఆగస్టు 13 (ప్రజాజ్యోతి):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ నూతన సిఐ గా బాధ్యతలు స్వీకరించిన వెంకటేశ్వర్లు బుధవారం రోజు మీడియా సమావేశం ఏర్పాటు చేసి పాత్రికేయులతో మాట్లాడుతూ అసాంఘిక కార్యకలాపాలపై నిరంతరం నిఘా ఉంటుందని శాంతిభద్రతల విషయంలో ఎలాంటి రాజీలేదని శాంతిభద్రతలకు విఘాతం కల్పిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని సిఐ అన్నారు.ప్రజలు తమ సమస్యలను నేరుగా వచ్చి చెప్పుకోవాలని ఏలాంటి పైరవులు లేకుండా ప్రజలకు సేవ చేయడానికి సిద్ధంగా ఉన్నామని అన్నారు. సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారాలు చేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో మహాదేవపూర్ ఎస్సై పవన్




కుమార్, సెకండ్ ఎస్ఐ నాందేవ్ తదితరులు పాల్గొన్నారు.

# బురదమయం అయిన రోడ్డుపై వరి నాట్లు వేసి స్థానికుల నిరసన

**-రోడ్డుకు అడ్డంగా చింత మొద్దులతో నిరసన-నిరసన కారులకు నచ్చ చెప్పిన ఎస్ఐ తిరుపతి**





**బయ్యారం,ఆగస్టు 13. ప్రజా జ్యోతి:** మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండల కేంద్రంలోని రామచంద్రపురం వెళ్లే ప్రధాన రహదారిలో రుద్రమదేవి వీధి, బండ్లమాంబ గుడి సమీపంలో రోడ్డు అధ్వాన స్థితికి చేరి పట్టించుకునే నాధుడు లేక అటువైపు వెళ్లే వాహనదారులు అబ్బే.. ఇది రోడ్డేనా అని ముచ్చటించుకుంటున్నారు.రోడ్డు మారమ్మత్తులపై కాలనీ వాసులు అధికారులకు అనేక సార్లు పిర్యాదు చేసినా..రోడ్డు మరమ్మత్తులు చేయకపోవడంతో బుధవారం బురదమయం అయిన రోడ్డుపై చింత మొద్దులు అడ్డుగా పెట్టి బురదలో వరి నాట్లు వేసి తమ నిరసన వ్యక్తం చేశారు.ట్రాఫిక్ అంతరాయం గురించి తెలుసుకున్న స్థానిక ఎస్సై తిరుపతి సంఘటనా స్థలానికి చేరుకొని రోడ్డుపై దుంగలు పెట్టి నిరసన వ్యక్తం చేస్తున్న కాలనీవాసులైన బైరు అర్జున్, వీరభద్రం,దేశాయిరాము,నాగేష్,అర్జున్, బిక్షం,నాగేశ్వరరావులకు నచ్చజెప్పి,రోడ్డు మరమ్మతులు త్వరితగతిన పూర్తయ్యే విధంగా కృషి చేస్తామని హామి ఇచ్చారు.ఈ సందర్భంగా ఎస్ఐ తిరుపతి రోడ్డు మరమ్మతులు త్వరగా చెయ్యాలని పంచాయతీ కార్యదర్శి శ్రీధర్,ఆర్అండ్ బి అధికారులతో చరవాణిలో మాట్లాడినట్లు తెలిపారు.

# శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకల కరపత్రముల ఆవిష్కరణ ఆహ్వానం

**ఆవిష్కరించిన బిజెపి పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జన్నపురెడ్డి సురేందర్ రెడ్డి.**



**ఎల్కతుర్తి ఆగస్టు 13 (ప్రజా జ్యోతి):** ఎల్కతుర్తి మండలం వల్బాపూర్ గ్రామం శ్రీ పశుపతినాథ్ దేవాలయంలో త్రైత సిద్ధాంతం,ఇందు జ్ఞాన వేదిక, ప్రబోధా సేవా సమితి ఎల్కతుర్తి శాఖ తరపున శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు విశ్వావసు నామ సంవత్సరం శ్రావణమాసం తేదీ 16%-08-%2025 శనివారం నుండి తేదీ 17%-08-%2025 ఆదివారం వరకు వేడుకల గురించి ఎల్కతుర్తి శాఖ అధ్యక్షులు ఆలయ అర్చకులు శ్రీ సదానిరంజన్ సిద్ధాంతి తెలియజేశారు. శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకల కరపత్రములను బిజెపి పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జన్నపురెడ్డి సురేందర్ రెడ్డి శ్రీ కృష్ణ జన్మాష్టమి కరపత్రాలు ఆవిష్కరించరు.దేవదేవుడైన జగద్గురువు శ్రీకృష్ణ పరమాత్మ జన్మాష్టమి వేడుకలు ఊరు ఎరిగింపు పల్లకి సేవ కార్యక్రమాలు పూర్వకాలంలో 11 రోజుల వేడుకలుగా ఉండేవని కాలక్రమమున తగ్గిపోయాయని శ్రీశ్రీశ్రీ ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరులు మళ్లీ పూర్వ వైభవం తెలియజేసి జన్మాష్టమి వేడుకలను 11 రోజులు చేసే విధంగా దైవ విధానాన్ని తెలియజేశారని, ఆధ్యాత్మిక గ్రంథాలు త్రైత సిద్ధాంత భగవద్గీత అనుబంధ 101 గ్రంథాలు రచించి అందించారని ఎంతో విలువైన దైవ జ్ఞానము ఆ గ్రంథాల్లో ఉంది అనే విషయం ప్రజలందరూ గమనించాలని ఈ శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను అత్యంత భక్తి శ్రద్ధలతో దైవభావంతో నిర్వహించడం జరుగుతుందని భక్తులందరూ స్వామివారి సేవా,పూజ కార్యక్రమంలో పాల్గొని దైవ జ్ఞాన అనుగ్రహాన్ని పొంద వలసిందిగా ఇందు జ్ఞాన వేదిక ప్రబోధ సేవా సమితి ఎల్కతుర్తి మండలం శాఖ అధ్యక్షులు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు శ్రీ సదానిరంజన్ సిద్ధాంతి, శ్రీరామోజు సతీష్ చారి, కందుకూరి మహేష్ చారి, నల్ల రాజిరెడ్డి, కమిటీ సభ్యులు శివనారాయ సింగ్, వెంకట్, సాకేత్, కీర్తన్,రాణి, రేవతి, కల్పన,స్రవంతి, తనుష,దివిజ, క్షేత్రజ్ఞ, రిషి,మోక్షజ్ఞ తదితరులు పాల్గొన్నారు.

## కలిసికట్టుగా మాదక ద్రవ్యాల ను నిర్మూలించాలి



**చిట్యాల( ప్రజా జ్యోతి ) ఆగస్టు 13:** మాదకద్రవ్యాల నిర్మూలనకు కలిసికట్టుగా కృషి చేయాలని మండల విద్యాధికారి కోడెపాక రఘుపతి అన్నారు. బుధవారం స్థానిక ఉన్నత పాఠశాలలో ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు శ్రీరామ్ రఘుపతి ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఏఎస్ఐ మధుసూదన్, మండల విద్యాశాఖ అధికారి కోడెపాక రఘుపతి లు హాజరయ్యారు. పాఠశాలలోని విద్యార్థిని విద్యార్థుల అందరి చేత మాదకద్రవ్యాల నిర్మూలన ప్రతిజ్ఞ చేపించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మానవ మనుగడకు మాదకద్రవ్యాలు పెనుముప్పు గా మారుతుందని దీనిని అందరం కలిసికట్టుగా నిర్మూలించాలని అన్నారు. యువత మాదకద్రవ్యాల కు దూరంగా ఉన్నప్పుడే శారీరకంగా మానసికంగా ఆరోగ్యంగా ఎదుగుతాడని తెలిపారు. ఈ కార్యక్రమంలో బొమ్మ రాజమౌళి రామనారాయణ శ్రీనివాస్ ఉస్మాన్ అలీ శంకర్ బుర్రసరయ్య సరళ దేవి నీలిమారెడ్డి విజయలక్ష్మి మౌనిక స్వామి సూరం సాంబమూర్తి గుర్రపు చందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ముత్యాలమ్మ బోనాల పండుగ



**మరిపెడ,ఆగస్టు13(ప్రజాజ్యోతి):** మరిపెడ మండలం వీరారం గ్రామంలో ముత్యాలమ్మ బోనాల పండుగను బుధవారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా మహిళలు డప్పు చప్పుల మధ్య బోనాలతో ఊరేగింపుగా ముత్యాలమ్మ తల్లి ఆలయానికి చేరుకున్నారు.అక్కడ ముత్యాలమ్మ అమ్మవారికి పసుపు,కుంకుమతో బోనం చెల్లించారు.పాడి పంటలు పండి ప్రజలంతా సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని అక్కడి గ్రామ దేవత వేడుకున్నారు.అనంతరం అమ్మవారికి యాటలు,కోళ్లు బలిచ్చి మొక్కులు తీర్చుకున్నారు.

## మైసమ్మ తల్లి గుడి నిర్మాణానికి ఉద్వాసన పూజలు



**హసన్‌పర్తి, ఆగస్టు 13(ప్రజాజ్యోతి):** గ్రామ దేవత కట్ట మైసమ్మ తల్లి గుడి పునర్నిర్మాణ పనుల కోసం ఈరోజు ఉద్వాసన పూజలు ఘనంగా నిర్వహించారు. పంబాల రమేష్ ఆధ్వర్యంలో పాత గుడిని తొలగించి, కొత్త గోపురంతో ఆలయాన్ని నిర్మించి అమ్మవారిని ప్రతిష్టించేందుకు గ్రామ పెద్దల సమక్షంలో పూజలు జరిగాయి.ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ గురుమూర్తి శివకుమార్, హసన్‌పర్తి అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు పిట్టల కుమార్ స్వామి, ప్రధాన కార్యదర్శి జన్ను కిషన్, కన్వీనర్ పెద్దమ్మ శ్రీనివాస్ పాల్గొన్నారు.పూజల్లో అన్ని కులాల ప్రజలు ఉత్సాహంగా పాల్గొన్నారు. పిట్టల జితేందర్, పెద్దమ్మ శ్రీనివాస్ రాయల్, గోనెల ఉపేందర్, పెద్దమ్మ మహేందర్, సంగినేని వీరేశం, పిట్టల మునేష్, పెద్దమ్మ కొమురెల్లి, దాడి రాజు, జన్ను సురేష్, దూడల ప్రకాష్, పెద్దమ్మ నరసన్న, సంగినేని రాజు, పెద్దమ్మ కాంతి, పులి అలిల్, ఆరెపల్లి సారయ్య, సది తదితరులు హాజరయ్యారు.

# ఉత్తర తెలంగాణలో వరంగల్ మహానగరం జాతీయ స్థాయికి ఎదగాలి



**ఆత్మకూరు, ఆగష్టు 13 (ప్రజాజ్యోతి):** 1300 సంవత్సరాల చరిత్ర కలిగిన కాకతీయ సామ్రాజ్య రాజధాని వరంగల్ నగరాన్ని అనాలోచితంగా అహంకారంతో అశాస్త్రీయంగా రెండు ముక్కలు చేసి జిల్లాలుగా మార్చిన కారణంగా వరంగల్ నగరం అభివృద్ధి ఆగిపోయింది. రెండు ముక్కలు చేసి ఇది మహానగరం అనడానికి అవమానకరంగా ఉందని ప్రొఫెసర్ కూరపాటి వెంకట్ నారాయణ తెలంగాణ ఉద్యమకారుల రాష్ట్ర వేదిక చైర్మన్ ఆవేదన చెందారు. ముఖ్యమంత్రి, మంత్రిమండలి, సామాజికవేత్త, ఆర్థికవేత్త, సైంటిస్టు, డాక్టరు, లీగల్ ఎక్స్పర్ట్, ఇంజనీరు, ఆర్కిటెక్ట్, రాజకీయ నాయకుడు అన్నీ తానై ఏకపక్ష నిర్ణయాలు చేసి రాష్ట్ర అభివృద్ధిని ఆర్థిక వ్యవస్థను గత పాలకులు చిన్నాభిన్నం చేశారని ప్రొఫెసర్ వెంకట్ నారాయణ ఆందోళన చెందారు. గత ప్రభుత్వం చేసిన తప్పులను ప్రస్తుతం అధికారంలో ఉన్న నాయకులు సరిదిద్దాలని కోరారు. బుధవారం ఆత్మకూరు మండల కేంద్రం లో విలేకరుల సమావేశం నిర్వహించి ఉత్తర తెలంగాణకు తలమానికంగా అభివృద్ధి కేంద్రంగా వరంగల్ మహా నగరం అభివృద్ధి చెందడానికి వరంగల్ హనుమకొండ రెండు జిల్లాలను ట్రైసిటీగా మహానగరంగా తీర్చి దిద్దవలసిన బాధ్యత ఈనాటి ఉమ్మడి జిల్లా నాయకత్వానిదే అని అన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో గత పది సంవత్సరాల కల్వకుంట్ల పాలనలో వరంగల్ ఉమ్మడి జిల్లా తో పాటు వరంగల్ నగరం అన్ని రంగాల్లో అణిచి వేయబడి అభివృద్ధిలో సిరిసిల్ల సిద్దిపేట గజ్వేల్ నగరాల కంటే వెనుకకు నెట్టివేయ బడిందన్నారు. కాజీపేట్ రైల్వే జంక్షన్ వరంగల్ రైల్వే స్టేషన్ ఆర్ ఇ సి, కె ఎం సి, కాకతీయ విశ్వవిద్యాలయం ఇంకా అనేక విద్యాసంస్థలతో ఎదుగుతున్న వరంగల్ నగరాన్ని గత పాలకులు విచ్చిన్నం చేయడాన్నీ జీర్ణించుకోలేని ఉత్తర తెలంగాణ ముఖ్యంగా ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రజలు కర్రు కాల్చి వాత పెట్టి గత ప్రభుత్వాన్ని గద్దె దించారని ప్రస్తుత పాలకులు గుర్తుంచుకోవాలన్నారు. రెండు జిల్లాలను కలిపి ఒకే జిల్లాగా ప్రకటించి వరంగల్ మహా నగరం సర్వతో ముఖాభివృద్ధికి కావలసిన ఇన్నర్ రింగ్ రోడ్డు ఔటర్ రింగ్ రోడ్ నిర్మాణం, మాస్టర్ ప్లాన్ అమలు, కాకతీయ టెక్స్టైల్ పార్క్ సంపూర్ణ అభివృద్ధి, ట్రై సిటీ అన్ని ప్రాంతాలలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ సిస్టం పూర్తి చేసి పూర్తి చేయడం, మామునూర్ ఎయిర్ పోర్ట్ నిర్మించి వరంగల్ ఉమ్మడి జిల్లా సత్వర అభివృద్ధికి, ఎదుగుతున్న యువత కు ఉపాధి ఉద్యోగ ఆదాయం కల్పించడానికి తోడ్పడాలని ఈ ఉమ్మడి జిల్లాకు సంబంధించిన ఇన్చార్జి మంత్రి వర్యులు, మంత్రులు శాసనసభ్యులు, శాసనమండలి సభ్యులు పార్లమెంటు సభ్యులను ఇతర ప్రజాప్రతితులను, నాయకులను అధికారులను అభ్యర్థించారు. జిల్లాలు చిన్న చిన్న ముక్కలు చేస్తే గాని విదేశీ పెట్టుబడులు, స్వదేశీ పెట్టుబడులు ప్రాంతీయ పెట్టుబడులు జిల్లాల్లోకి ప్రవహించడానికి ఇష్టపడరని గుర్తించాలి. అభివృద్ధి మూలాలు విధ్వంసానికి గురి అవుతాయి అన్నారు. వరంగల్ మహానగరం విషయంలో ఇదే జరిగిందన్నారు. హైదరాబాదు చుట్టుపక్కల గల నలగొండ, మహబూబ్నగర్, రంగారెడ్డి, మెదక్ జిల్లాల సమన్వయంతో హైదరాబాద్ నగరం అభివృద్ధి చెందిన ఒక అభివృద్ధి నమూనా రాష్ట్ర ప్రజల ముందు నాయకుల ముందు ఉందన్న విషయం విస్మరించరాదన్నారు. గతంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రములో పాలకుల నిర్లక్ష్యం వల్ల స్వ రాష్ట్రలో కూడా గత పాలకుల అవినీతి, పక్షపాత, విధ్వంస పూరితమైన విధానాల వల్ల ఉత్తర తెలంగాణ ప్రాంతం అభివృద్ధిలో మరి వెనుకబడిన విషయాన్ని గుర్తించాలని స్వరాష్ట్రములోనైనా రాష్ట్రమంతా సమగ్ర అభివృద్ధి సాధించినప్పుడే రాష్ట్రం రైసింగ్ తెలంగాణ గా ఎదుగుతుందనీ ప్రజలు నమ్ముతారని అన్నారు. తెలంగాణ ఉద్యమకారుల రాష్ట్ర వేదిక కన్వీనర్ సోమ రామ మూర్తి మాట్లాడుతూ వరంగల్ చరిత్రను, సంస్కృతిని, రాజకీయ చైతన్యాన్ని అభివృద్ధి గతిని గత పాలకులు ఉద్దేశపూర్వకంగానే విధ్వంసం చేశారని ప్రస్తుత ప్రభుత్వం తగిన దిద్దుబాటు చర్యలు వెంటనే చేపట్టాలని కోరారు. ఉమ్మడి జిల్లా తెలంగాణ రైతు సంఘం అధ్యక్షులు సోమిడి శ్రీనివాస్ ఓదెల రాజన్న తదితరులు పాల్గొన్నారు.

# అవయవాలు దానం చేద్దాం..మరొకరికి బతుకునిద్దాం

**-సూరం సుధాకర్ రెడ్డి**



**బయ్యారం,ఆగస్టు 13. ప్రజా జ్యోతి:** మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలం మనం మట్టిలో కలిసిపోకముందే మన అవయవాలను మరికొందరికి దానం చేసి ప్రాణం పోయవచ్చని బుధవారం అవయవదాన దినోత్సవం సందర్భంగా సూరం సుధాకర్ రెడ్డి అన్నారు.అవయవదానం వల్ల ఒక్కరు పదుల సంఖ్యలో జీవితాలను నిలబెట్టవచ్చనే నిజం మనలో చాలా మందికి తెలియదు.అవయవదానంపై సరైన అవగాహన లేకపోవడం కారణంగా ఏ కారణంగా చనిపోయినా మనం మట్టిలో కలిసిపోతున్నామే కానీ, మరొకరి జీవితాన్ని నిలపవచ్చునని ఆలోచించడం లేదు.అవయవదానంపై మనలో చాలా మందికి సరైన అవగాహన లేదు.నిజానికి ఏ వయసు వారైనా అవయవదానం చేయవచ్చు.18 ఏండ్లలోపు వారు తల్లిదండ్రుల అనుమతితో ఈ బృహత్ కార్యక్రమంలో పాల్గొనవచ్చు. అవయవదానాన్ని ప్రోత్సహించేందుకు ప్రభుత్వం ప్రత్యేకంగా జీవన్‌దాన్ అనే సంస్థను ఏర్పాటు చేసింది, అవయవాలు కావాల్సిన వారు ఈ సంస్థలో తమ పేర్లను నమోదు చేసుకోవాలి.ప్రాధాన్యతాక్రమం ఆధారంగా సేకరించిన అవయవాలను నిపుణుల పర్యవేక్షణలో అందిస్తారు. అలాగే, రోడ్డు ప్రమాదాల్లో తీవ్రంగా గాయపడి బ్రెయిన్‌డెడ్‌గా వైద్యులు ప్రకటించిన వారి కుటుంబీకులు కూడా ఈ సంస్థను సంప్రదించి తమ వారి అవయవాలను దానం చేస్తారు. కొన్నిసార్లు జీవన్‌దాన్ సభ్యులే ఇలాంటి వారిని గుర్తించి వారి అనుమతితో అవయవాలను సేకరిస్తారు.అవయవాలు అందుబాటులో లేక ఎందరో రోగులు మానసిక ఒత్తిడికి లోనవుతున్నారు. కొందరు ప్రాణాలు కోల్పోతున్నారు. మనం ఇంకా సామాజిక, మతపరమైన కట్టుబాట్ల మధ్య కొట్టుమిట్టాడుతూ ఉన్నాం. ఫలితంగా అవయవాలను దానం చేసేందుకు చాలా తక్కువ మంది ముందుకొస్తున్నారు. అవగాహనాలోపం, అపోహలు అవయవదానానికి ప్రధాన ప్రతిబంధకాలుగా మారాయి. మనకు అవసరం వచ్చినప్పుడు కాకుండా అందరి కోసం అవయవ దానంపై విస్తృతంగా ప్రచారం నిర్వహించాలి. జీవన్‌దాన్‌లో పెద్ద సంఖ్యలో దాతల పేర్లు నమోదయ్యేలా చూడాలి. మనకు తెలిసిన వారు బ్రెయిన్‌డెడ్ అయిన సందర్భాల్లో వారి కుటుంబాలను ఒప్పించి అవయవాలను దానం చేపించాలని సూరం సుధాకర్ రెడ్డి అన్నారు.

# పరకాల, సిద్దాపూర్ హాస్పిటల్ ను ఆకస్మిక తనిఖీ చేసిన అధికారులు

**వైద్యాధికారులు అప్రమత్తంగా ఉండాలి**

**క్షేత్రస్థాయిలో క్యాంపులను నిర్వహించాలి**

**రాష్ట్ర ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ, ప్రాజెక్ట్ డైరెక్టర్ డా. వాసం వెంకటేశ్వర్ రెడ్డి**





**హన్మకొండ జిల్లా ప్రతినిధి: ఆగస్టు 13, (ప్రజా జ్యోతి):** వైద్యులు అందుబాటులో ఉండాలని రాష్ట్ర ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ, ప్రాజెక్ట్ డైరెక్టర్ డా. వాసం వెంకటేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం తెలంగాణా ముఖ్య మంత్రి ఆదేశాల మేరకు సీజనల్ వ్యాధుల నియంత్రణ, పర్యవేక్షణ ప్రత్యేక అధికారిగా నియామకం అయిన (ఉమ్మడి వరంగల్ జిల్లాలకు ) తెలంగాణ రాష్ట్ర ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ, ప్రాజెక్ట్ డైరెక్టర్ డాక్టర్ వాసం వెంకటేశ్వర్ రెడ్డి పరకాల ఏరియా ఆసుపత్రిని, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిద్దాపూర్ ,వంగ పహాడ్ గ్రామాన్ని డి ఎం హెచ్ ఓ డాక్టర్ ఏ అప్పయ్యతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్యాధికారి , పరకాల ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ ఏరియా ఆసుపత్రిలో జిల్లాలో సీజనల్ వ్యాధుల నియంత్రణకు తీసుకున్న చర్యలను గురించి, పి.హెచ్.సి లో అందుతున్న వైద్యాన్ని, వివిధ విభాగాల సేవలను ప్రత్యేక అధికారికి తెలిపారు. ఈ సందర్భంగా ప్రత్యేక అధికారి, డాక్టర్ వాసం వెంకటేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండటమే కాకుండా ప్రజలు అవగాహన కలిగి ఉండాలని ,నీరు శుభ్రంగా ఉంటే ప్రజలు సీజనల్ వ్యాధుల బారిన పడకుండా ఎక్కువ శాతం అరికట్టవచ్చని,బహిరంగ ప్రదేశాల్లో చెత్త, చెదారం లాంటిది ఉన్నట్లైతే వెంటనే చర్యలు తీసుకోవాలని, క్రమం తప్పకుండా శానిటేషన్ చేయాలని , డ్రై డే పాటించాలని అధికారులకు సూచించారు.డి ఎం హెచ్ ఓ డాక్టర్ అప్పయ్య మాట్లాడుతూ సీజనల్ వ్యాధులను అరికట్టేందుకు క్షేత్ర స్థాయిలో జిల్లా కలెక్టర్ ఆదేశాలతో స్పెషల్ ఆఫీసర్స్ తో పర్యవేక్షణచేపిస్తున్నారని, మున్సిపల్, పంచాయతీ , వైద్య ఆరోగ్య శాఖల అధికారులతో ఎప్పటికప్పుడు రివ్యూ లు చేయడమే కాకుండా నిరంతరం సీజనల్ వ్యాధులు ప్రబలకుండ క్షేత్ర స్థాయి సందర్శనలు చేసేలా తగు జిల్లా కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారని, ఆకస్మిక తనిఖీలు జరుగుతాయని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ డైరెక్టర్ నాగార్జున, ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. గౌతమ్ చౌహాన్, అడిషనల్ డిఎంహెచ్ ఓ, జిల్లా మలేరియా అధికారి డా. టి మదన్మోహన్ రావు, డా. శ్రీ పాల్ వైద్యాధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# ఎర్రగుట్టగుట్టలో అమిగోస్ క్రికెట్ కేఫ్ ప్రారంభం



**హసన్ పర్తి, ఆగస్టు-13(ప్రజాజ్యోతి):** ఎర్రగట్టు గుట్ట ఎమ్మెస్ఆర్ గార్డెన్ సమీపంలో నూతనంగా ఏర్పాటు చేసిన అమిగోస్ క్రికెట్ %ఽ% కేఫ్ ను బీఆర్ఎస్ పార్టీ 66వ డివిజన్ అధ్యక్షుడు పావుశెట్టి శ్రీధర్ మంగళవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ ఉపాధ్యక్షుడు ఇమ్మడి రాజేందర్, యువజన అధ్యక్షుడు వల్లల శ్రీకాంత్ గౌడ్, కేదాసి రాకేష్, వేల్పుల సాయి కుమార్ యాదవ్, సంబరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# స్వతంత్ర సమరయోధురాలు మోకిడి మల్లమ్మ కన్నుమూత



**భీమదేవరపల్లి, ఆగస్టు 13 (ప్రజా జ్యోతి) :** స్వాతంత్ర్య సమరయోధుడు ముత్తారం గ్రామానికి చెందిన మోకిడి రాజేశ్వరరావు సతీమణి మోకిడి మల్లమ్మ బుధవారం వారి స్వగృహంలో స్వర్గస్తులయ్యారు. ఆమె వయస్సు సుమారు 95 సం.లు. దేశ స్వాతంత్ర్య సమరంలో, ముఖ్యంగా తెలంగాణ సాయుధ పోరాట సమయంలో ప్రజలకు చైతన్యం కల్పించడంలో రాజేశ్వరరావు, మల్లమ్మ కీలక పాత్ర పోషించారు. పోరాట దశలో ఇద్దరూ కలిసి పల్లె పల్లె తిరిగి రైతులకు, కూలీలకు చైతన్యం కల్పించారు. ఆ కాలంలో ఎదురైన అణచివేతలతో పాటు, బ్రిటిష్ పాలనలోని అన్యాయాలపై గళమెత్తారు. మల్లమ్మ మరణవార్త తెలుసుకున్న ప్రాంతీయ ప్రజలు, కుటుంబ సభ్యులు, స్నేహితులు, స్వాతంత్ర్య సమర స్ఫూర్తిని గౌరవించే కార్యకర్తలు పెద్ద ఎత్తున విచారం వ్యక్తం చేస్తున్నారు. గురువారం అంత్యక్రియలువారి స్వగృహం ముత్తారంలో నిర్వహించనున్నారని గ్రామస్తులు తెలిపారు.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను పరిశీలించిన రవీందర్ రెడ్డి



**రాయపర్తి, ఆగస్ట్ 13 ప్రజా జ్యోతి:** మండలంలోని ఊకల్ గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను బుధవారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఈదులకంటి రవీందర్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను లబ్ధిదారులు త్వరితగతిన పూర్తి చేసుకోని ప్రభుత్వం అందిస్తున్న ఆర్థిక సహాయాన్ని పొందాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట ఏఎంసి వైస్ చైర్మన్ సరికొండ కృష్ణారెడ్డి,మాజీ మండల పార్టీ అధ్యక్షులు మాచర్ల ప్రభాకర్,మండల పార్టీ ఉపాధ్యక్షులు భూక్య సమ్మయ్య, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు చిర్ర మల్లయ్య,మండల ఎస్టీ సెల్ అధ్యక్షులు గుగు లోత్ శ్రీనివాస్,మండల పార్టీ నాయకులు ఎండీ నయీమ్,ఐరెడ్డి ఎల్లారెడ్డి,గ్రామ పార్టీ అధ్యక్షులు బూడిద రవి, పాల శ్రీనివాస్,డిజె శ్రీను, డికొండ సంతోష్ తదితరులు పాల్గొన్నారు.


# మెడికవర్ హాస్పిటల్ లో అత్యంత సంక్లిష్టమైన శస్త్ర చికిత్సను విజయవంతంగా నిర్వహించిన వైద్యులు




**వరంగల్ సిటీ, ఆగస్టు13(ప్రజాజ్యోతి):** వరంగల్ ప్రాంతంలో గుండె చికిత్సల్లో ఒక కీలక మైలురాయిగా, మెడికవర్ హాస్పిటల్స్ అధునాతన గుండె వైఫల్యంతో బాధపడుతున్న 71 సంవత్సరాల వ్యక్తికి మెడికవర్ హాస్పిటల్ వైద్యులు టి.ఏ.వి.ఐ (ట్రాన్స్‌కాథెటర్ అయోర్టిక్ వాల్వ్ ఇంప్లాంటేషన్/రీప్లేస్‌మెంట్) ప్రక్రియను విజయవంతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆసుపత్రి నిర్వాహకులు బుధవారం మీడియా సమావేశం ఏర్పాటు చేసి శస్త్ర చికిత్స వివరాలను వెల్లడించారు. వైద్యులు మాట్లాడుతూ ఈ ప్రక్రియతో రోగికి అత్యంత ప్రమాదకరమైన ఓపెన్-హార్ట్ సర్జరీ అవసరం లేకుండా పోయింది. ఈ సంక్లిష్టమైన, ప్రాణాలను రక్షించే ప్రక్రియను మెడికవర్ హాస్పిటల్స్ చీఫ్ ఆఫ్ కార్డియాలజీ అండ్ డైరెక్టర్, స్ట్రక్చరల్ హార్ట్ అండ్ అడ్వాన్స్‌డ్ కరోనరీ ఇంటర్వెన్షన్స్ అయిన డాక్టర్ ప్రమోద్ కుమార్ కుచులకంటి నేతృత్వంలో నిర్వహించారు. వరంగల్‌కు చెందిన 71 ఏళ్ల రోగి గత మూడు సంవత్సరాలుగా శ్వాస తీసుకోవడంలో తీవ్ర ఇబ్బందులు, ఛాతీ నొప్పి వంటి సమస్యలతో బాధపడుతున్నారు. వైద్య పరీక్షల అనంతరం ఆయనకు తీవ్రమైన కాల్షిఫిక్ ఏయోర్టిక్ స్టెనోసిస్ (గుండెలోని ప్రధాన కవాటం ఇరుకై, కాల్షియం పేరుకుపోవడం) ఉన్నట్లు నిర్ధారణ అయింది. ఆసుపత్రిలో చేరినప్పుడు, ఆ రోగికి తీవ్రమైన శ్వాస ఆడకపోవడం, ఛాతీ నొప్పి, కళ్లు తిరగడం వంటి లక్షణాలతో పాటు కిడ్నీ, కాలేయ సంబంధిత సమస్యలు కూడా ఉన్నాయి. వయసు, ఇతర ఆరోగ్య సమస్యల కారణంగా ఆయనకు శస్త్రచికిత్స చేయడం చాలా ప్రమాదకరమని భావించాం. అందుకే మేము టి.ఏ.వి.ఐ ప్రక్రియను ఎంచుకున్నాము. ఛాతీని తెరవకుండా, గుండె కండరాలను కోయకుండా స్థానిక మత్తుతో తొడ భాగంలోని ధమని ద్వారా ఈ ప్రక్రియను నిర్వహించామని డాక్టర్ ప్రమోద్ వివరించారు. **శస్త్ర చికిత్స గూర్చి:** టి ఏ వి ఐ అనేది అధిక శస్త్రచికిత్స ప్రమాదం ఉన్న రోగుల కోసం ఉద్దేశించిన ఒక అధునాతన, కనీస కోతతో కూడిన కవాట మార్పిడి పద్ధతి. ఇది సాంప్రదాయ ఓపెన్-హార్ట్ సర్జరీతో పోలిస్తే వేగవంతమైన కోలుకోవడం, తక్కువ నొప్పి, ఆసుపత్రిలో తక్కువ రోజులు ఉండటం, అలాగే జీవితాంతం రక్తం పలుచబడటానికి మందులు వాడాల్సిన అవసరం లేకపోవడం వంటి అనేక ప్రయోజనాలను అందిస్తుంది. సాధారణంగా మెట్రో నగరాల్లో మాత్రమే లభించే ఈ ఆధునిక చికిత్స ఇప్పుడు వరంగల్‌లోనే అందుబాటులో ఉంది. రోగి మరుసటి రోజే నడవగలిగారు. 48 గంటల్లో డిశ్చార్జ్ అయ్యారు. వరంగల్‌లో ఈ సదుపాయం అందుబాటులో ఉండటంతో, స్థానిక రోగులు హైదరాబాద్ లేదా ఇతర ప్రధాన నగరాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా ప్రపంచ స్థాయి గుండె చికిత్సను తమ ఇంటి దగ్గరే పొందగలుగుతున్నారు అని డాక్టర్ ప్రమోద్ తెలిపారు. మెడికవర్ హాస్పిటల్స్ వరంగల్, అనుభవజ్ఞులైన వైద్య బృందాలు, అధునాతన మౌలిక సదుపాయాలు, 24/7 అత్యవసర గుండె సేవల ద్వారా ఈ ప్రాంతంలోని రోగులకు అత్యుత్తమ వైద్య సంరక్షణను అందిస్తూ అగ్రగామిగా నిలుస్తోందని తెలిపారు. తనకు రెండో జీవితాన్ని ప్రసాదించినందుకు డాక్టర్ ప్రమోద్ మరియు ఆయన బృందానికి రోగి తన హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్యులు, సెంటర్ హెడ్, నిర్వాహకులు పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన

## మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణ రెడ్డి



**గణపురం ప్రజాజ్యోతి ఆగస్టు 13:** గణపురం మండల మాజీ జడ్పీటిసి మోటపోతుల శివ శంకర్ గౌడ్ - లావణ్య కుమారుడి వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి ఈ కార్యక్రమంలో బి ఆర్ఎస్ మండల పార్టీ ప్రెసిడెంట్ మోతే కరుణాకర్ రెడ్డి మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పోలీసాని లక్ష్మీ నరసింహారావు మాజీ పిఏసిఎస్ చైర్మన్ పోరెడ్డి పూర్ణచందర్ రెడ్డి సీనియర్ నాయకులు బైరాగాని కుమారస్వామి గాజర్ల చింటూ మార్క సాయి హాఫిజ్ వాజిత్ చక్రి అభి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పోచమ్మ బోనాలు



**గణపురం ప్రజాజ్యోతి ఆగస్టు 13:** గణపురం మండలంలోని ధర్మారావుపేటలో శ్రావణమాసం బుధవారం పోచమ్మ తల్లి బోనాల జాతర అంగరంగ వైభవంగా జరగడం కార్యక్రమంలో భాగంగా గ్రామ దేవతలకు చిర సారె పసుపు కుంకుమ పూలు పండ్లు డప్పు చప్పుల్లతో శివసత్తుల ఆటపాటలతో కోడి మేకల భక్తుల సందడితో ఊర పోచమ్మ తల్లి బోనాల జాతర ఊరంత ఉత్సాహంతో ఉత్సవాన్ని విజయవంతంగా జరుపుకున్నామని ఆలయ నిర్మాణ కమిటీ చైర్మన్ ఆకుల సుభాష్ ముదిరాజ్ తెలిపారు.

# ఎంజీఎం హైస్కూల్లో ఘనంగా రంగుల దినోత్సవ వేడుకలు




**గణపురం ప్రజాజ్యోతి ఆగస్టు13:**గణపురం (ము)చెల్పూర్ మేజర్ గ్రామపంచాయతీ పరిధిలోని ఎంజీఎం హైస్కూల్ యందు మన చుట్టూ ఉన్న ప్రపంచాన్ని మనం ఎలా అనుభవిస్తామో రంగులు ప్రభావితం చేస్తాయి.కావున పసుపు రంగు మన సంస్కృతిని, నారింజరంగు మన మెదడును ,ఎరుపు రంగు అభిరుచి, శౌర్యమును, పింకురంగు ఓర్పు, ప్రశాంతతను, ఆకుపచ్చ రంగు పర్యావరణాన్ని, నీలం రంగు నిజాయితీని తెలియజేస్తుందని విద్యార్థులకు ఉపాధ్యాయినిలు తెలియజేస్తూ పిల్లలతో వివిధ రకాల డ్రాయింగ్ పోటీలు నిర్వహించి రంగురంగుల బొమ్మలు తయారు చేయించి నిజ జీవితంలో రంగుల ప్రాముఖ్యతను తెలియజేశారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ గ్యాదంగి సతీష్ మాట్లాడుతూ పిల్లలు వస్తువులను క్రమబద్ధీకరించడానికి, నిర్వహించడానికి, వర్గీకరించడానికి సరిపోల్చడానికి ఈ కార్యక్రమ సహాయపడుతుందని రంగులను గుర్తించడం వలన దృశ్యమాన ఆధారాలు మరియు పదాల మధ్య జ్ఞానపరమైన సంబంధం రూపొందించడానికి తమను తాము వ్యక్తీకరించే సామర్థ్యం మెరుగుపడుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు గ్యాదంగి తిరుపతి, గ్యాదంగి రమాదేవి, సిలువేరు శ్రీనివాస్, ప్రిన్సిపల్ మధుకర్ ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతిని ఘనంగా నిర్వహించాలి

**జనగామ (కొడకండ్ల) ఆగస్టు 13 (ప్రజాజ్యోతి) :**
ఆగస్టు 18 న సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి సందర్భంగా పాపన్న గౌడ్ జయంతి కార్యక్రమాన్ని గ్రామ గ్రామాన ఘనంగా నిర్వహించాలని గౌడ ఐక్య సాధన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పొడిశెట్టి వెంకన్న గౌడ్, జనగామ జిల్లా అధ్యక్షుడు తండా రమేష్ గౌడ్ బుదవారం పిలుపునిచ్చారు. పాపన్న జయంతిని గ్రామ గ్రామాన గౌడ సంఘాల అధ్యక్షులు, కమిటి సభ్యులు, సంఘు సభ్యులు అందరూ పాల్గొని, బహుజనులు, బీసీ బిడ్డలందరినీ ఆహ్వానించి పాపన్న జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించాలని పిలుపునిచ్చారు.

## కాళేశ్వర ఆలయంలో మహా లింగార్చన



**కాళేశ్వరం, ఆగస్టు 13.ప్రజా జ్యోతిః**
దక్షిణ కాశీగా పేరుగాంచిన మహాదేవపూర్ మండలంలోని శ్రీ కాళేశ్వర ముక్తేశ్వర స్వామి వారి ఆలయంలో బుధవారం సాయంత్రం అనిశెట్టి మండపంలో మహా లింగార్చన అత్యంత వైభవోపేతకంగా ఆలయ అర్చకులు నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు పణింద్ర శర్మ ఆధ్వర్యంలో అర్చకులు పండితులచే మహా లింగార్చన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం మహాలింగార్చనకు వచ్చిన భక్తులకు ఆలయ అర్చకులు స్వామివారి ప్రసాదములను అందజేశారు. ప్రతాప మారుతి భజన మండలి చెన్నూరు వారిచే భజన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో శ్రీ కాళేశ్వర ముక్తేశ్వర స్వామి ఆలయ కార్యనిర్వహణాధికారి ఎస్ మహేష్. సూపరిండెంట్ బుర్రి శ్రీనివాస్. భక్తులు,మహిళలు, గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పరిసరాల పరిశుభ్రతతో వ్యాధులు దూరం



**వాజేడు, ఆగస్టు 13, (ప్రజాజ్యోతి):**
వర్షాకాల ప్రభావంతో వైరస్ వలన జ్వరాలు వచ్చే అవకాశం ఉన్నందున ప్రజలు విష జ్వరాల బారిన పడకుండా ఉండేందుకు ముందస్తు జాగ్రత్త చర్యగా పేరూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని శ్రీరాంనగర్ గ్రామంలోగల ఎస్సీ కాలనీలో వైద్యాధికారి రహీల్ ఆధ్వర్యంలో బుధవారం వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసి జ్వరం, దగ్గు, జలుబు, ఇతర వ్యాధులు ఉన్న 30 మందిని పరీక్షించి మందులను పంపిణీ చేశారు. అనంతరం వైద్యాధికారి రహీల్ మాట్లాడుతూ దోమల వలన వ్యాధులు వస్తున్నాయి కనుక దోమతెరలను వాడాలని, వాతావరణ మార్పులు, పరిసరాల అశుభ్రత వలన జ్వరాలు వచ్చే అవకాశాలు ఉన్నందున ప్రతి ఒక్కరూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకొని వ్యాధులకు దూరంగా ఉండాలని, తప్పనిసరిగా మాస్కులను ధరించాలని, ప్రతి 20 నిమిషాలకు ఒకసారి చేతులను శుభ్రం చేసుకోవాలని, మంచి పోషక విలువలు ఉన్న ఆహారం తీసుకోవాలని, వేడివేడి ఆహార పదార్థాలను మాత్రమే తినాలని, కాచి చల్లార్చిన నీటిని మాత్రమే త్రాగాలని ప్రజలకు తెలిపారు. ఈ కార్యక్రమంలో హెచ్ఈఓ వేణుగోపాల కృష్ణ, హెల్త్ అసిస్టెంట్ జయంత్ లాల్, పంచాయతీ సిబ్బంది, ఆశా కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## భారీ వర్షాల కారణంగా మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**తహసిల్దార్ ముప్పు కృష్ణ.**

**నల్లబెల్లి, ఆగస్టు 13( ప్రజా జ్యోతి)ః**
వరంగల్ జిల్లా వ్యాప్తంగా గత రెండు రోజుల నుండి భారీ వర్షాలు కురుస్తున్నాయి కావున ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని మండల తహసిల్దార్ ముప్పు కృష్ణ తెలిపారు వారు మాట్లాడుతూ అవసరమైతే తప్ప ఇంటి నుంచి బయటకు రావొద్దని విద్యుత్ స్తంభాలు వైర్లకు దూరంగా ఉండాలన్నారు ప్రమాదకర ప్రదేశాలకు వెళ్ళకూడదు ఎవ్వరూ కూడా చెరువుల దగ్గరకు చాపల వేటకు వెళ్లరాదని శిథిలావస్థలో ఉన్న గృహాలలో ఉండకూడదని సూచించారు. భారీ వర్షాల కారణంగా అనుకోకుండా ఏదైనా ప్రమాదం సంభవిస్తే మీ యొక్క గ్రామానికి చేసిందిన గ్రామ పంచాయతీ సెక్రటరీ కి లేదా




రెవెన్యూ సిబ్బందికి తెలియపరచాలని వారు పేర్కొన్నారు.

## షాపుర్ గ్రామానికి ఆర్టీసీ బస్సు పునఃప్రారంభం..!

**-మహాలక్ష్మి పథకం మహిళలకు ఎంతో ఉపయోగం**

**పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి**





**సంగెం,ఆగస్టు13(ప్రజాజ్యోతి):**
మహాలక్ష్మి పథకం కింద మహిళల ఉచిత ప్రయాణాలతో పాటు ఆర్టీసీ ఆర్థికంగా బలోపేతం అవుతుందని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి అన్నారు.బుధవారం రోజున మండలంలోని షాపూర్,లోహిత,రామచంద్రపురం గ్రామాల మీదుగా పునరుద్ధరించబడిన కొత్త ఆర్టీసీ బస్సు సర్వీస్ లను ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి ప్రారంభించారు.అనంతరం రిబ్బన్ కట్ చేసి,బస్సును స్వయంగా నడుపుతూ ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే రేవూరి మాట్లాడుతూ..రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం మొట్టమొదటి సారిగా అమలు చేస్తున్న మహాలక్ష్మి పథకం విజయవంతంగా కొనసాగుతున్నదని అన్నారు.2023 డిసెంబర్ 9 నుంచి మహాలక్ష్మి పథకం అమల్లోకి రాగా ఆర్టీసీ బస్సుల్లో మహిళలు ఉచితంగా ప్రయాణం చేస్తున్నారని అన్నారు.తెలంగాణ,కర్ణాటకలో మాత్రమే మహిళలకు ఉచిత బస్ ప్రయాణాన్ని అందిస్తున్నారని,త్వరలో ఇతర రాష్ట్రాల్లో కూడా అమలు చేయబోతున్నారని అన్నారు.రాష్ట్ర వ్యాప్తంగా 200 కోట్ల టికెట్లపై ఉచిత బస్ ప్రయాణాల ద్వారా ఆర్టీసీకి 6వేల కోట్లు లాభం వచ్చిందని తెలిపారు.గ్రామీణ పట్టణ ప్రాంతాల మధ్య రవాణా వ్యవస్థను మరింత మెరుగుపరచడం కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యమన్నారు.కొత్త బస్సుల ప్రవేశం ద్వారా ప్రజలకు సమయానికి, సౌకర్యవంతంగా ప్రయాణం చేసే అవకాశం లభిస్తుందని తెలిపారు.భవిష్యత్తులో నియోజకవర్గంలోని మరిన్ని గ్రామాలకు రవాణా సౌకర్యాలను అందించేందుకు కృషి చేస్తానని అన్నారు.నియోజకవర్గంలోని ప్రజలకు సౌకర్యవంతమైన రవాణా సేవలు అందించేందుకు ప్రభుత్వం ఆధ్వర్యంలో కొత్త ఆర్టీసీ బస్సులు ప్రారంభిస్తున్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మాధవరెడ్డి,వర్కింగ్ ప్రెసిడెంట్ రమేష్,మాజీ ఎంపిపి కందగట్ల కళావతి-నరహరి,షాపుర్ లోహిత గ్రామాల పార్టీ అధ్యక్షులు శ్రీనివాస్,సత్యం,మండల నాయకులు కార్యకర్తలు గ్రామ ప్రజలు యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## చింతలపల్లి గ్రామంలో అంగరంగా వైభవంగా పోచమ్మ బోనాలు

**-మొక్కులు సమర్పించుకున్న గ్రామస్థులు..**

**-పోచమ్మతల్లి దీవెనలతో గ్రామ ప్రజలు సుఖసంతోషాలతో ఉండేలా చూడాలి**

**-గ్రామ మాజీ ఉపసర్పంచ్ బండి రాధిక**



**సంగెం,ఆగస్టు13(ప్రజాజ్యోతి):**
మండలంలోని చింతలపల్లి గ్రామంలో గ్రామ దేవత పోచమ్మతల్లికి గ్రామస్థులు బోనమెత్తారు.బుదవారం రోజున గ్రామంలో ప్రతీ ఇంటి నుంచి బోనం తయారుచేసుకొని మహిళలు ఆలయానికి తరలివెళ్లారు.అనంతరం అమ్మవారికి నైవేద్యాన్ని సమర్పించారు.యువకుల కేరింతలు మధ్య బోనాలు,ఊరేగింపు నిర్వహించారు.గ్రామస్తులంతా పోచమ్మ తల్లి ఆలయానికి చేరుకున్నారు.వర్షాలు బాగా కురిపించి ప్రజలు సుఖసంతోషాలతో ఉండేలా చూడాలని మొక్కుకున్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఎట్టకేలకు బాహుబలి మోటార్ల ద్వారా నీటి విడుదల

**- వారం రోజులపాటు నీటి విడుదల కొనసాగుతాయన్న అధికారులు**

**- వర్షం వ్యక్తం చేస్తున్న స్థానిక రైతులు**




**రామడుగు, ఆగస్టు13,( ప్రజా జ్యోతి) :** ఎట్టకేలకు బాహుబలి మోటార్ల ద్వారా అధికారులు నేటి విడుదల బుధవారం ప్రారంభించారు. రామడుగు మండలంలోని లక్ష్మీపూర్ గాయత్రి పంప్ హౌస్ ద్వారా మూడు బాహుబలి పంపులను ఆన్ చేసి ఎల్లంపల్లి జలాలను గ్రావిటీ కాలువలోకి ఎత్తిపోస్తున్నట్లు ఇరిగేషన్ అధికారులు తెలిపారు.అలాగే ఒక్కో మోటారు ద్వారా 3150 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నట్లు డి ఈ రాంప్రదీప్ తెలిపారు.అలాగే మూడు మోటార్ల ద్వారా నీటిని ఎత్తిపోసి మధ్య మానేరుకు తరలిస్తున్నట్లు తెలిపారు.ఈ నీరు గ్రావిటీ కెనాల్ ద్వారా వరద కాలువ 110 కిలోమీటర్ల పాయింట్ వద్ద చేరుకొని అక్కడి నుండి బోయినపల్లి మండలం మీదుగా కొదురుపాక వద్ద నిర్మించిన మిడ్ మానేరు ప్రాజెక్టుకు నీటిని తరలిస్తున్నట్లు డి ఈ తెలిపారు.ప్రస్తుతం గోదారి ఎగువన భారీ వర్షాలు పడడంతో గోదావరిలో వరద నీటి ప్రవాహం ఎక్కువైనందున ఎల్లంపల్లి జలాలను అధికారులు ఎట్టకేలకు వదిలారు.ఎల్లంపల్లి జలాలను పంప్ హౌస్ ద్వారా విడుదల చేయడంతో స్థానిక రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.ఇట్టి నీటి విడుదల వారం రోజులపాటు కొనసాగుతాయని ఇరిగేషన్ అధికారులు తెలిపారు.నీటి విడుదలపై గతంలో సైతం ప్రతిపక్షాలు నిరసనలు చేసిన విషయం తెలిసిందే.

## మిల్ట్రీ సైనికుల వల్లనే భారతదేశం సుభిక్షంగా ఉంటుంది

**బిజెపి మండల అధ్యక్షుడు చిలువేరి సంపత్ కుమార్**

**కాల్వ శ్రీరాంపూర్ ప్రజా జ్యోతి ఆగస్టు 13:**కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలో బిజెపి పార్టీ ఆధ్వర్యంలో తిరంగా యాత్ర కార్యక్రమాన్ని అంబేద్కర్ విగ్రహం నుండి ప్రభుత్వ పాఠశాల మీదుగా బస్టాండ్ వరకు నిర్వహించారు ఈ యాత్రలో జాతీయ పతాక జెండాను ప్రదర్శించారు ఈ కార్యక్రమం ముందు అంబేద్కర్ విగ్రహానికి



పూలమాలలు వేసి నివాళులర్పించారు దేశభక్తిని చాటారు ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ నెంబర్ ఉప్పుల కుమార్ మండల ప్రధాన కార్యదర్శి గరిడే కిషన్ మండల ఉపాధ్యక్షులు పిల్లల మల్లి రాములు మండల కార్యదర్శి కొత్తగట్టు నాగరాజు నాయకులు ఈ ఆట నరేష్ చొప్పరి సదానందం సిరిపురం రమేష్ సముద్రాల శ్రీనివాస్ రాగుల రాజ్ కుమార్ నామని రవీందర్ సంపంగి తిరుపతి దుస్సా సాయి చిర్లంచ తిరుపతి కారుపాకల శంకర్ బిజెపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కరీంనగర్ నగరంలో నిర్వహించే బిసి కథన బేరి వాయిదా

**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ,(ప్రజా జ్యోతి), ఆగస్టు 13:**

ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో తేదీ 14, 15, 16, మరియు 17 తారీఖులలో అతి భారీ వర్షాలు పడే అవకాశమున్నట్లు ప్రభుత్వ వాతావరణ శాఖ సూచనలు మేరకు ప్రభుత్వ ముందస్తు హెచ్చరికల దృష్టి యందుంచుకుని నేడు భారత రాష్ట్ర సమితి పూర్వపు జిల్లా ఆధ్వర్యంలో నిర్వహించ తలపెట్టిన బిసి కథన బేరి వాయిదా వేయడం జరిగిందని పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి బుధవారం ఒక ప్రాంతంలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. తదుపరి వాతావరణం అనుకూలించిన తర్వాత నిర్వహించబడుటకు తేదీ నిర్ణయించుటకు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.. కావున భారత రాష్ట్ర సమితి కార్యకర్తలు, బీసీ నాయకులు అభిమానులు గమనించాలని కోరారు.

## భారీ వర్షానికి జిల్లా ప్రధాన ఆసుపత్రిలోని పలు వార్డులలోకి వరదనీరు

**-జిల్లా కలెక్టర్ తో కలిసి ఆసుపత్రిని పరిశీలించిన ఎమ్మెల్యే గండ్ర**





**భూపాలపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ ఆగస్టు 13 (ప్రజా జ్యోతి):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా లో మంగళవారం కురిసిన భారీ వర్షానికి జిల్లా ప్రధాన ఆసుపత్రిలోని పలు వార్డులలోకి వరదనీరు చేరి రోగులు ఇబ్బంది పడిన ఘటనపై బుధవారం జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తో కలిసి ఆసుపత్రిని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పరిశీలించారు.వైద్యరోగ్య శాఖ ఇంజనీరింగ్ అధికారుల నిర్లక్ష్యం వల్లే వర్షపు నీరు చేరిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆసుపత్రి పై అంతస్తు నిర్మాణం జరుగుతున్న క్రమంలో ఇంజనీరింగ్ అధికారులు ముందస్తు జాగ్రత్తలు తీసుకోకుండా నిర్మాణం చేపట్టడం వలన వరద నీరు ఆసుపత్రి లోని వార్డులలో చేరడం జరిగిందని వెంటనే ఇంజనీరింగ్ శాఖ అధికారులతో ఫోన్ లో మాట్లాడి ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా జాగ్రత్తలు వహించాలని హెచ్చరించారు.అంతే కాకుండా గత ప్రభుత్వం హయాంలో ఆసుపత్రి నిర్మాణం జరిగిందని అప్పుడు ఆసుపత్రి నిర్మాణం తక్కువ ఎత్తులో నిర్మించడం, సరైన జాగ్రత్తలు తీసుకోకుండా సి.సీ నిర్మాణం చేపట్టారని అందువల్ల వరద నీరు ఆసుపత్రి ఆవరణలో చేరుతుందని తెలిపారు. త్వరలోనే ఆసుపత్రి ఆవరణలో గార్డెనింగ్ పనులు చేపట్టి సుందరంగా తీర్చిదిద్దుతామని రోగులు ఎవరు ఆందోళన చెందే అవసరం లేదని అన్నారు. ఆసుపత్రిని అన్ని విధాల అభివృద్ధి చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సూపరిన్ టెన్డెంట్ రాజేంద్ర ప్రసాద్, ఆర్.ఎం.ఓ దివ్య, టి జిఎంఐడిసి ఏ.ఈ రవి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల గ్రహణ శక్తి పెరిగేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలి

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**ఇందిరమ్మ ఇండ్ల గ్రౌండింగ్ పై అధికారులు దృష్టి సారించాలి**

**పెద్దపల్లి మండలం నిమ్మపల్లి గ్రామంలో మండల పరిషత్ ప్రైమరీ స్కూల్, ఐ**

**ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్**



**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,( ప్రజాజ్యోతి), ఆగస్టు-13:-** విద్యార్థుల గ్రహణ శక్తి (కాంప్రహెన్షన్) స్కిల్ పెరిగేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. బుధవారం పెద్దపల్లి మండలం నిమ్మపల్లి గ్రామంలో మండల పరిషత్ ప్రైమరీ స్కూల్, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఆకస్మికంగా తనిఖీ చేశారు.పాఠశాలలోని 4వ తరగతి పిల్లల ఇంగ్లీష్ రీడింగ్ స్కిల్స్ ను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, పాఠశాలలో పిల్లలు బాగా చదువుతున్నారని, కాని చదవింది అర్థం చేసుకోవడంలో కొంత వెనుకబడి ఉన్నారని, పిల్లలకు చదివింది అర్థమయ్యేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని, విద్యార్థులకు గ్రహణ శక్తి పెరిగేలా చూడాలని అన్నారు.పిల్లలకు చదవడం, రాయడం వంటి ప్రాథమిక విద్యా ప్రమాణాల పెంపు పై దృష్టి సారించాలని అన్నారు. పాఠశాలలో డ్యూయల్ డెస్క్ ఏర్పాటు, వాల్ రైటింగ్, కిచెన్ మరమ్మత్తు ప్రతిపాదనలు తయారు చేసి అందించాలని , అవసరమైన నిధులు మంజూరు చేస్తామని కలెక్టర్ తెలిపారు. అనంతరం నిమ్మపల్లి గ్రామంలో నిర్మాణం అవుతున్న ఇందిరమ్మ ఇండ్లను కలెక్టర్ తనిఖీ చేశారు. పైలట్ గ్రామంలో 140 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు కాగా, ఇప్పటివరకు కేవలం 45 ఇండ్లు మాత్రమే గ్రౌండ్ కావడానికి గల కారణాలను కలెక్టర్ ఆరా తీశారు. లబ్ధిదారులతో చర్చించి ఇండ్ల నిర్మాణ పనులు త్వరగా ప్రారంభమయ్యేలా చూడాలని కలెక్టర్ ఎంపిడిఓ ను ఆదేశించారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం జరుగుతున్న లబ్ధిదారులతో కలెక్టర్ ఇంటరాక్ట్ అయ్యారు. ఇంటి నిర్మాణానికి సంబంధించి చెల్లింపులు సకాలంలో అందుతున్నాయని లబ్ధిదారులు సంతోషం వ్యక్తం చేశారు. పేమెంట్ పడుతున్నాయి .ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట పీడీ హౌసింగ్ రాజేశ్వర్, హెడ్ మాస్టర్ సతీష్, పెద్దపల్లి ఎంపిడిఓ వెంకటేశం, పంచాయతీ రాజ్ ఏఈ నరేష్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



